క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక

వైరా కోఆర్డినేటర్ బోయినపల్లి..



కృష్ణమూర్తికి కాంగ్రెస్ కండువా కప్పుతున్న దీపాదాస్ మున్షీ

వైరా: బీఆర్ఎస్ వైరా అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ బోయినపల్లి కృష్ణమూర్తి తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో పీసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమమంత్రి పొన్నం ప్రభాకర్‌రావు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మహేష్‌కుమార్ గౌడ్‌ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దీపాదాస్ మున్షీ ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సంతగుడి చైర్మన్ అడ్డగోడ ఐలయ్య..



కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కారేపల్లి: కారేపల్లి వేంకటేశ్వరస్వామి (సంతగుడి) చైర్మన్ అడ్డగోడ ఐలయ్య బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో హైదరాబాద్‌లో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి ఐలయ్యను పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, కార్పొరేషన్ చైర్మన్ సత్యం, టీపీసీసీ సభ్యుడు సీతారాములు, ఏన్కూర్ సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, గుగులోత్ చింటూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమ పూజలు

సత్తుపల్లిటౌన్: శ్రీరామాయణ సప్తాహ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సత్తుపల్లిలో ప్రముఖ ప్రవచనకర్త నల్లాన్‌చక్రవర్తుల రామకృష్ణమాచార్య ఆధ్వర్యాన రామసహస్రనామార్చనలతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. అదేవిధంగా గోపూజ చేశారు. ముందుగా శ్రీరామయణ ప్రవచనం నిర్వహించారు. ఎన్‌సీహెచ్ సీతారామానుజాచార్యులు, వేణుగోపాలాచార్యులు, జనార్దనాచార్యులు, రామలక్ష్మణులు, బాల లీలాకృష్ణ, మందపాటి కేశవరెడ్డి, నాగారపు సుబ్బారావు, వెంకటేశ్వరరావు, శంకర్‌రావు, చైతన్య పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు

ముదిగొండ: మండలపరిధిలోని కమలాపురంలో శ్రీఅంకమ్మ, శ్రీమహాలక్ష్మి, మద్దిరావమ్మ, పెద్దమ్మ అమ్మవార్ల జాతర సందర్భంగా శుక్రవారం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవార్లను ప్రత్యేక అలంకరణలతో, పూలతో అలంకరించి పూజలు చేశారు.

మతోన్మాద శక్తులను ఓడించాలి



మాట్లాడుతున్న వెంకటరెడ్డి

ఏన్కూరు: వచ్చే ఎన్నికల్లో మతోన్మాద శక్తులను ఓడించాలని సీపీఐ ఎంఎల్ మాస్ కల్లూరు డివిజన్ కార్యదర్శి ఎ.వెంకటరెడ్డి కోరారు. మండలంలోని రాజలింగాలలో శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు విప్లవ పార్టీలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్‌మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకుడు ఎస్‌కె లాల్‌మియా, మండల కార్యదర్శి కొండ వెంకటేశ్వర్లు, డివిజన్ నాయకులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

ముదిగొండ: ముదిగొండకు చెందిన సీనియర్ పాత్రికేయుడు ఉప్పు కోటేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి శుక్రవారం రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌లు పూలుచల్లి నివాళులు అర్పించారు. కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్మినేని రమేష్‌బాబు, మాజీ జెడ్పీటీసీ పసుపులేటి దేవేంద్రం, నాయకులు వినోద్, రాజశేఖర్, సతీష్, ఉపేందర్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.



కల్లూరురూరల్: పెద్దకోరుకొండిలో సిలువయాత్ర ప్రదర్శన చేస్తున్న క్రైస్తవులు




మధిర: సిలువ మోస్తున్న దృశ్యం

కదిలింది కరుణ రథం

భక్తి శ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే

- చర్చిల్లో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు
- కంటతడి పెట్టించిన సిలువమార్గ ప్రదర్శన



మానవాళి పాప విముక్తి కోసం తన ప్రాణాలను సిలువపై అర్పించిన రోజున జరుపుకునే గుడ్‌ఫ్రైడేను శుక్రవారం క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు మరణ ఘట్టాలను ర్యాలీలో ప్రదర్శించారు. పురవీధుల్లో తిరుగుతూ యేసు పడిన శ్రమలను కళ్లకు కట్టినట్లు సిలువ మోస్తూ ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని మాట్లాడారు. అనంతరం చర్చిల్లో ఫాదర్లు, పాస్టర్లు ప్రార్థనలు నిర్వహించి దైవ సందేశమిచ్చారు. మనషులు పాపాలు క్షమించబడాలంటే నీతిమంతుని రక్తం చిందించాలని, అందుకోసమే ఏసుక్రీస్తు సిలువలో ప్రాణాన్ని కోల్పోయాడని వివరించారు. అనంతరం ఉదయం నుండి ఉపవాసంతో చర్చిలకు వచ్చిన క్రైస్తవులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరా: సిలువ మోస్తున్న మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్



కొణిజర్ల: సిలువ ప్రదర్శన చేస్తున్న క్రైస్తవులు



వైరారూరల్: కొండకొడిమ గుట్టలపైకి సిలువతో..



సత్తుపల్లిటౌన్: సిలువ మోస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి, భక్తులు



ఏన్కూరులో..



కారేపల్లిలో..



ఎర్రుపాలెం: బనిగండ్లపాడులో..



తల్లాడ: సిలువ మార్గ ప్రదర్శన చేస్తున్న క్రైస్తవులు



బోనకల్‌లో..



చింతకాని: నాగులవంచలో సిలువతో ప్రదర్శన నిర్వహిస్తున్న క్రైస్తవులు



పెనుబల్లి: జేహెచ్‌ఎం చర్చిలో ప్రార్థనలు చేస్తున్న ఫాదర్ బీరెల్లి వరప్రసాద్

అమ్మపాలెంలో ఇఫ్తార్ విందు

హాజరైన పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ దయాకర్‌రెడ్డి



అమ్మపాలెంలో ప్రార్థనలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, ముస్లింలు

కొణిజర్ల: మండలంలోని అమ్మపాలెంలో మైనార్టీ పెద్ద షేక్ గాలీబ్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్‌చైర్మన్ బొర్రా రాజశేఖర్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రార్థనలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాంపూడి రోశయ్య, పొట్లపల్లి శేషగిరిరావు, రాయల పుల్లయ్య, గుండ్ల కోటేశ్వరరావు, షేక్ రంజాన్, హుస్సేన్, స్థానిక పెద్దలు పాషా, సలీమ్, మౌలానా, మత పెద్దలు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి



అవగాహన కల్పిస్తున్న పంచాయతీ సిబ్బంది

చింతకాని: ఎండ తీవ్రతకు భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామప్రజలకు సూచించారు. చింతకాని గ్రామంలో శుక్రవారం నీటి పొదుపుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి నీటి పొదుపు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంట్లో ఉన్నటువంటి నల్లాలకు ట్యాపులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నీటిని వృథా చేసిన వారిపై చర్యలు తీసుకోవటంతో పాటు నీటి కనెక్షన్‌ను తొలగించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ సైదులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'కమలం' వికసించడం ఖాయం..



బోనకల్: మండలంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో అభ్యర్థి వినోద్‌రావు, నాయకులు

చింతకాని/బోనకల్: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకోవడం ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు ధీమా వ్యక్తం చేశారు. చింతకాని మండలం నాగులవంచతో పాటు బోనకల్ మండల కేంద్రంలో శుక్రవారం ఆయన నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అలాగే, నాగులవంచలో నిర్వహించిన సమావేశంలో వినోద్‌రావు మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో మోదీ ప్రభంజనతో బీజేపీ దేశంలో అధికారంలోకి రావడం ఖాయమని, ఖమ్మంలోనూ గెలుపు దిశగా పయనిస్తోందని తెలిపారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రానున్నందున ఖమ్మంలో కూడా గెలిస్తే జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందనే విషయాన్ని నాయకులు ఓటర్లకు వివరించాలని సూచించారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రతీ ఓటర్‌ను కలిసి కేంద్రం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. కాగా, నాగులవంచ, బోనకల్‌లోని పలు ఆలయాల్లో ఆయన పూజలు చేయగా.. వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, నాయకులు అప్పారావు, దిద్దుకూరి వెంకటేశ్వరరావు, జ్వాలా నర్సింహారావు, మందా సరస్వతి, మద్దినేని వెంకటేశ్వరరావు, సిలివేరు సాంబశివరావు, రామిశెట్టి నాగేశ్వరరావు, పెరుమాళ్ల విజయరాజు, కోట సికిందర్, అనగాని రామారావు, ఆలస్యం వీరప్రసాద్, బొర్రా శ్రీనివాసరావు, తాతారావు, నాగాచారి, పాతూరి ముకుందరావు, సిద్ధిమియా, గుగులోతు నాగేశ్వరావు, విజయరాజు, కోటపర్తి సుదర్శన్, తాళ్లూరి సురేష్, దొంగల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



వైరా: ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులు అర్పిస్తున్న టీడీపీ నాయకులు

వైరా/మధిర/బోనకల్/సత్తుపల్లిరూరల్: టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం వైరాలో పార్టీ మండల అధ్యక్షుడు కిలారు సురేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదే విధంగా మధిరలో పార్టీ మధిర పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు ఆధ్వర్యంలో, బోనకల్‌లో పార్టీ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో, సత్తుపల్లిలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగు దేశం పార్టీ తెలంగాణలో పూర్వ వైభవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, నాయకులు రామకృష్ణయ్య, ప్రదీప్, రామకృష్ణ, స్రవంతి, సావిత్రి , ఉషారాణి, ఎం వెంకటేశ్వరరావు, పూర్ణచందర్‌రావు, మధుసూధనరావు, పూర్ణయ్య, అప్పారావు, బాణాల వెంకటేశ్వర్లు , శ్రీను, చేకూరి శేఖర్ బాబు, ఐటీ విభాగం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్, మండల అధ్యక్షుడు మార్నిడి పుల్లారావు, గురువులు, మైనీడి జగన్ మోహన్ రావు, మేడేపల్లి రాణి, గద్దల ప్రకాష్ రావు, గట్టిగుండె జయరాజు, పోతినేని వరమ్మ, పాశం రామనాదం, చట్టు వెంకటేశ్వర్లు, రావూరి రంగయ్య, సాదినేని హనుమంతరావు,మైనేని రవికుమార్,బందం అనిల్,గంగుల శ్రీను,నల్లమోతు సత్యనారాయణ,మామిళ్ళ కొండలు, టి.రాంబాబు, ఎం.మోహన్, రాచర్ల చందు, మోహన్‌రావు, శ్రీకాంత్, అప్పారావు, వెంకటేశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన మండల పైకా భవనం



కొణిజర్ల: మండల కేంద్రంలో క్రీడా అవసరాల కోసం నిర్మించిన మండల పైకా భవనాన్ని శిథిలావస్థకు చేరుకుంది. మండలంలో సుమారు 12 ఏళ్ల క్రితం ప్రభుత్వం రూ.లక్షల నిధులు వెచ్చించి ఈ భవనాన్ని నిర్మించింది. అప్పటి నుంచి పట్టించుకోకపోవడంతో చెదలు పట్టి, గోడలు శిథిలమైయ్యాయి. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని భవనాన్ని తిరిగి పునరుద్దరించాలని క్రీడాభిమానులు కోరుతున్నారు.

నూతన వస్త్రాలు పంపిణీ

సత్తుపల్లిటౌన్: రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని హనుమాన్ నగర్‌లో స్థానిక 18వ వార్డు కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పాల్గొని మహిళలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి.కమల్‌పాషా, ఎస్కే రఫీ, సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, చెన్నారావు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ



సొసైటీ ఎరువుల గోదాంను తనిఖీ చేస్తున్న ఏడీఏ కరుణశ్రీ

కారేపల్లి: కారేపల్లిలోని పలు ఎరువుల దుకాణాల్లో వైరా డివిజన్ ఏడీఏ కరుణశ్రీ శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ.. డీలర్లు తప్పనిసరిగా రైతుల ఆధార్ కార్డును పీఓఎస్ (పాయింట్ ఆఫ్ సేల్) మిషన్‌లో ఎంటర్ చేసి ఎరువులు అమ్మాలన్నారు. ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ అమ్మకూడదని, నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమె వెంట ఏఓ ఉమామహేశ్వరరెడ్డి ఉన్నారు.

అనారోగ్యంతో సినీ ఆర్టిస్ట్ మృతి



వీరభద్రం(ఫైల్)

మధిర: మధిర పట్టణానికి చెందిన సినీ ఆర్టిస్ట్ దూదిపాళ్ల వీరభద్రం(72) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. వీరభద్రం గతంలో మధిర గ్రామ పంచాయతీలో బిల్ కలెక్టర్‌గా, ఆ తర్వాత మధిర ఆర్టీసీ డిపోలో బస్ కండక్టర్‌గా పనిచేశారు. ఉద్యోగ విరమణ అనంతరం సినిమాల పట్ల ఆసక్తి ఉండడంతో చిత్ర పరిశ్రమ వైపు వెళ్లి కొంతకాలం పాటు హైదరాబాదులో స్థిరపడ్డారు. రాజన్న, బాహుబలి, నేనింతే వంటి సినిమాల్లో నటించడంతో పాటు పలు సీరియల్స్‌లో నటించారు. ఆయనకు భార్య జయలక్ష్మి, కుమారుడు పాండురంగారావు ఉన్నారు. సుమారు వారం రోజులుగా మధిర పట్టణంలోని బంజారా కాలనీలో ఉన్న ఆయన స్వగృహంలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. వీరభద్రం మృతి పట్ల టీవీఎం పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, మాధవరపు నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. శరీర అవయవదానం చేయడంతో వీరభద్రం మృతదేహాన్ని ఖమ్మం మెడికల్ కళాశాలకు అప్పగించారు.

అభివృద్ధిలో భాగస్వామిని అవుతా..



విజయ్, ఆయన తల్లిదండ్రులను సన్మానిస్తున్న దృశ్యం

కారేపల్లి: ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సింగరేణి మండల వాసిగా ఇక్కడ అభివృద్ధిలో భాగస్వామిని అవుతానని సీఎం పీఆర్‌ఓ దూదిపాళ్ల విజయ్‌కుమార్ తెలిపారు. సింగరేణి మండలంలోని కమలాపురానికి చెందిన విజయ్, ఆయన తల్లిదండ్రులు భాస్కర్‌రావు-కళావతిని కారేపల్లిలో శుక్రవారం ప్రెస్‌క్లబ్, కమలాపురం యూత్ ఆధ్వర్యాన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17ఏళ్ల జర్నలిస్టుగా పనిచేసిన తాను ఈ అభివృద్ధిని బాధ్యతగా చేపడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోతు శకుంతల, జెడ్పీటీసీ వాంకుడోతు జగన్‌నాయక్‌తో పాటు రావూరి శ్రీనివాసరావు, పెద్దబోయిన ఉమాశంకర్, ఇమ్మడి రమాదేవి, పర్సా పట్టాభిరామారావు, సామినేని రాఘవులు, నర్సింగ్ శ్రీనివాసరావు, ఎండీ.బాబు, సీహెచ్. వెంకటేశ్వర్లు, నూతలపాటి నాగేశ్వరరావు, రేపాల సతీష్, వడ్డె ఉదయ్, చాగంటి లక్ష్మీనారాయణ, మల్లేల కోటేశ్వరరావు, ఆదెర్ల స్రవంతి, మాలోతు కిషోర్, బానోతు కుమార్, తోటకూరి పిచ్చయ్య, తలారి చంద్రప్రకాశ్, పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, సురేందర్ మనియార్ పాల్గొన్నారు.

ముస్లిం యూత్ కమిటీ ఎన్నిక



ముస్లిం యూత్ కమిటీ సభ్యులు

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని హాజరత్ అలీ ఇబ్నెతాలిబ్ మసీదులో శుక్రవారం ముస్లిం యూత్ కమిటీ ఎన్నికపై యువకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో నివసించే నిరుపేదలకు ఆర్థిక సాయం, ఖబరస్తాన్ అభివృద్ధితో పాటు పలు పంశాలపై చర్చించారు. అనంతరం వైరా మసీద్ పెద్ద మనుషుల సమక్షంలో వైరా మున్సిపాలిటీ యూత్ కమిటీ ఎన్నుకున్నారు. ముస్లిం యూత్ కమిటీ అధ్యక్షుడిగా షేక్.మహ్మద్ రిజ్వాన్, ఉపాధ్యక్షుడిగా షేక్.ఖలీల్, గౌరవ ఉపాధ్యక్షుడిగా మహ్మద్ రహీమ్ ఖురేషి, కార్యదర్శిగా పఠాన్ యాకుబ్ జానీ, కోశాధికారులుగా షేక్.సలీం, షేక్.నయీంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే మున్సిపాలిటీలో ఆయా వార్డుల్లో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి.. చేయాల్సిన పనులకు దిశానిర్దేశం చేశారు. భవిష్యత్‌లో యువకులందరూ ఏకతాటిపై నిలబడి ముస్లిం సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని తీర్మానం చేశారు. కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ నూతన కమిటీ ఎన్నిక



అధ్యక్ష, కార్యదర్శులు సాయిశేషు, యశ్వంత్

సత్తుపల్లిరూరల్: ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా బెజవాడ సాయిశేషు, వి.యశ్వంత్‌లను ఎన్నుకున్నారు. శుక్రవారం సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాలలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ సహాయ కార్యదర్శులుగా వెంకటేశ్వరరెడ్డి, కె.తిరుమల్, నేహారెడ్డి, ఉపాధ్యక్షుడిగా మదన్, వెంకటేష్, లాస్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్, డివిజన్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి



విలేకరులతో మాట్లాడుతున్న పాయపురు పెద్దచెరువు ఆయకట్టు రైతులు

కల్లూరురూరల్: మండలంలోని పాయపూరు పెద్దచెరువు ముంపు భూముల్లో అక్రమంగా పాస్‌పుస్తకాలు పొందిన వారిపై, పాసు పుస్తకాలు జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోలేటి శ్రీను, గజ్జల కృష్ణయ్య, ఎస్.వీరన్న, నుంసావత్ చందు, రాములు, ధారావత్ నాగులు కల్లూరు ఆర్డీఓ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రైతులు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. పెద్దచెరువు పాస్ పుస్తకాల విషయమై ఆర్డీఓకు ఫిర్యాదు చేశామని.. 107 ఎకరాల విస్తీర్ణం గల ఈ చెరువు ఆయకట్టులో సుమారు 400 ఎకరాల భూములు సాగవుతున్నాయన్నారు. సుమారు 70 ఎకరాలకుపైగా అక్రమంగా పట్టాలు పొందిన వ్యక్తులు చెరువు శిఖం, ముంపు భూములను ఆక్రమించుకొని మట్టితోలి ఎత్తు పెంచడంతో చెరువు వైశాల్యం చాలా వరకు తగ్గిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సర్వే నిర్వహించి భూమిని స్వాధీనం చేసుకుని పహాని, ధరణిలో నమోదై పొందిన పాసుపుస్తకాలను రద్దు చేయాలని రైతులు ఆర్డీఓను కోరారని తెలిపారు.